క్లుప్తంగా

నేత్రదానం చేయాలి



దాచేపల్లి: నేత్రదానం చేసి ప్రాణదాతలు కావాలని జిల్లా అంధత్వ నివారణ సొసైటీ అధికారిని డాక్టర్ ఎ.భువనేశ్వరి కోరారు. జాతీయ 40వ నేత్రదాన పక్షోత్సవాలు కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని కేసానుపల్లి కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. డాక్టర్ భువనేశ్వరి మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ నేత్రదానం చేయాలని కోరారు. సర్వేంద్రియానం నయనం ప్రధానం అన్నట్లుగా ప్రతి ఒక్కరూ రెండు కళ్లను సంరక్షించుకుంటూ తన మరణాంతరం ఇతరులకు ఉపయోగపడే విధంగా నేత్రదానం చేయాలని కోరారు. కార్యక్రమంలో దాచేపల్లి వైద్యాధికారి సాహిని సుల్తానా, ప్రిన్సిపాల్ అనిసెట్టి అరుణ, ఆరోగ్య విస్తరణ అధికారి పట్టాభి, నాయకులు నెల్లూరి రామకోటయ్య, హెల్త్ సూపర్వైజర్లు లక్ష్మయ్య, సరస్వతి, ఆంజనేయులు పాల్గొన్నారు.

న్యాయ అవగాహన సదస్సు



పిడుగురాళ్ల: మండల లీగల్ సర్వీసెస్ కమిటీ, బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో శనివారం న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా న్యాయమూర్తి టి.ప్రవళిక మాట్లాడుతూ... విద్యార్థుల వారి ఆశయాలు నెరవేరాలంటే తమ చదువులు ఆపకుండా బాల్య వివాహాలు చేసుకోకుండా ఉండాలని కోరారు. అప్పుడే ఉన్నత స్థాయికి వెళతారని తెలిపారు. విద్యార్థులు మీ స్నేహితులుకు ఎవరికి అయినా బాల్య వివాహం జరుగుతుందని మీకు తెలిస్తే ఉపాధ్యాయులకు కానీ, మీ తల్లిదండ్రులు ద్వారా పోలీస్ అధికారులకు తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె.కుమారస్వామి, సెక్రటరీ కె.వెంకటేశ్వర్లు, న్యాయవాది పి.మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ బిల్లులు చెల్లించ అవకాశం

మాచర్ల: విద్యుత్ బిల్లులు ఆదివారం చెల్లించేందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు ఏఈ కోటేశ్వరరావు శనివారం తెలిపారు. బకాయి బిల్లులు చెల్లించే సౌకర్యం సద్వినియోగించేసుకుని అధికారులకు సహకరించాలని కోరారు.

మాచర్ల కౌన్సిల్‌లో అజెండా ఆమోదం

మాచర్ల: స్థానిక పురపాలక సంఘ సాధారణ కౌన్సిల్ సమావేశం చైర్మన్ షేక్ మదార్ సాహెబ్ ఆధ్వర్యంలో శనివారం జరిగింది. 14 వార్డుల్లో వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనలు సమావేశంలో ప్రవేశపెట్టారు. రోడ్డులు లేని ప్రాంతాల్లో రోడ్లు నిర్మించేందుకు నిధులు కేటాయిస్తూ ప్రతిపాదనకు ఆమోదం తెలిపారు. పురపాలక సంఘ లీగల్ అడ్వైజర్‌గా మర్రెడ్డి శ్రీనివాసరెడ్డిని ఎంపిక చేస్తూ తీర్మానం చేశారు. 14 అంశాల్లో ఎక్కువగా రోడ్ల నిర్మాణ పనులు మాత్రమే ఉన్నాయి. దీనిపై మున్సిపల్ కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్‌లు సిద్దమ్మ, జ్యోతి, వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ డి.వేణుబాబు పాల్గొన్నారు.

విద్యా సామర్థ్యాలను పెంచాలి

నకరికల్లు: విద్యార్థుల సామర్థ్యాలను పెంచే విధంగా ప్రణాళికలు అమలు చేయాలని ఆదర్శ పాఠశాలల స్టేట్ అకడమిక్ మానిటరింగ్ అధికారి సుజన సూచించారు. మండలంలోని దేచవరం గ్రామంలోని ఆదర్శపాఠశాలలో శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పాఠశాల రికార్డులు తనిఖీ చేశారు. ఆరో తరగతి నుంచి ఇంటర్ వరకు విద్యార్థులతో నేరుగా మాట్లాడారు. పాఠశాల పరిశుభ్రత, క్రమశిక్షణ, అకడమిక్ రికార్డులు, విద్యార్థుల నైపుణ్యాలు, నోట్‌పుస్తకాల నిర్వహణ తదితర అంశాలపై వివరాలు సేకరించామన్నారు. ఉపాధ్యాయులతో చర్చించి మెరుగైన అంశాల అమలుకు పలు సూచనలు చేశామన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ వేళాంగిణి మేరి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శివరామ శేషయ్యకు క్రీడారత్న అవార్డు

సత్తెనపల్లి: పల్నాడు జిల్లా సత్తెనపల్లికి చెందిన సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయుడు కుర్రం శివరామ శేషయ్యకు మాస్టర్ అథ్లెటిక్స్‌లో సాధించిన విజయాలను, చేసిన సేవలను గుర్తిస్తూ ఆశ్రయ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో క్రీడారత్న అవార్డును ప్రదానం చేశారు. పట్టణంలోని వావిలాల గోపాలకృష్ణయ్య స్మృతి వనంలో జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా శనివారం శివరామశేషయ్యకు ఈ అవార్డును అందించి, పూలమాలలుతో సత్కరించారు. ఈ సందర్భంగా శివరామ శేషయ్య క్రీడా రంగానికి చేసిన సేవలను పలువురు కొనియాడారు.

నిధుల వినియోగంపై కౌన్సిలర్ల నిలదీత

- ఏ పనులకు ఖర్చు పెట్టారో చెప్పాలని డిమాండ్
- వాడీవేడిగా పిడుగురాళ్ల కౌన్సిల్ సమావేశం



కౌన్సిల్‌ను ఉద్దేశించి మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు

పిడుగురాళ్ల: మున్సిపల్ కార్యాలయ సాధారణ నిధులు ఏ పనులకు ఖర్చు పెట్టారో కౌన్సిల్‌లో వెల్లడించాలని మున్సిపల్ కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. స్థానిక మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు అధ్యక్షతన మున్సిపల్ సమావేశం నిర్వహించారు. కౌన్సిలర్లు మాట్లాడుతూ.. మున్సిపల్ కార్యాలయంలో ముందస్తు అనుమతులతో చేయిస్తున్న పనులకు సంబంధించి తీర్మానాలు ఒక రకంగాను, పనుల టెండర్లు పిలవటంలో, ఎం బుక్‌లో మరో రకంగాను ఇలా పొంతన లేకండా, పనుల వివరాలు సక్రమంగా లేకుండా పనులు చేపడుతున్నారని ఆరోపించారు. అలాగే ప్రతి నెల మున్సిపల్ సమావేశంలో జరిగిన పనులకు, జరగబోయిన పనులకు సంబంధించి వివరాలతో పాటు నిధుల బ్యాలెన్స్ సీటు వివరాలు కూడా గత ప్రభుత్వంలో ఏ నెలకు ఆ నెల మున్సిపల్ సమావేశంలో పొందుపరిచేవారని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత బ్యాలెన్స్ ఎంత ఉందో అర్థం కావటంలేదని వాపోయారు. కౌన్సిలర్లు అడిగినా అధికారులు చెప్పకపోవటం శోచనీయమన్నారు. 2వ వార్డు కౌన్సిలర్ కొక్కెర శ్రీను మాట్లాడుతూ.. ఎన్ని కౌన్సిల్ సమావేశాల్లో తమ వార్డులో సైడు కాలువలు, కల్వర్టు నిర్మించటం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. 9వ వార్డు కౌన్సిలర్ మాదాల కిరణ్‌కుమార్ మాట్లాడుతూ... మా వార్డులో హైస్కూల్ పిల్లలు వేళ్లే రహదారిలో ఉన్న గోతిని పూడ్చమన్నా పూడ్చటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ వార్డులో ట్యాప్ ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకొని వెళ్తే వాటర్ ట్యాప్ వేయటం కుదరదని చెబుతున్నారని మండిపడ్డారు. ప్రభుత్వానికి చెల్లిస్తామన్న రుసుం చెల్లిస్తామని తెలిపినా కుదరదని చెప్పడంపై విడ్డూరంగా ఉందన్నారు. అదే టీడీపీ ఇన్‌చార్జి ట్యాప్‌ను ఏర్పాటు చేయించమంటే అధికారులు ఏర్పాటు చేశారని సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. ప్రజాప్రతినిధి అగౌరపరచటానికే అధికారులు ఉందని ప్రశ్నించారు. 8వ వార్డు కౌన్సిలర్ గుర్రం అప్పిరెడ్డి మాట్లాడుతూ.. ఆగస్టు 15న తమ వార్డులో 5వ సచివాలయంలో జెండా వందన చేయాల్సిన తాము కనీసం అధికారులు ఆహ్వానం కూడా ఇవ్వకుండా టీడీపీ కార్యకర్తల చేత జెండా వందనం చేయించటం ఎంత వరకు న్యాయమని సూటిగా ప్రశ్నించారు. 16వ వార్డు కౌన్సిలర్ కత్తెరపు వాసుదేవరెడ్డి మాట్లాడుతూ... జానపాడు రోడ్డులో రైల్వే బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి వాటర్ పైపులైన్ తొలగించేందుకు 300 మీటర్లకు రూ.40 లక్షల చొప్పున 900 మీటర్లకు రూ. 1.20 కోట్లతో పాటు అదనంగా మరో రూ.14 లక్షలు కలిపి మొత్తం రూ.1.34 లక్షలు మున్సిపల్ నిధులు కేటాయించటం జరుగుతుందని, అది ఆర్‌అండ్‌బీ వారు చేస్తారు కదా, అసలే మున్సిపాలిటీ అప్పులలో మునిగిపోయిందని, ఎందుకు భరించాల్సి వచ్చిందని సభలో నిలదీశారు. కౌన్సిలర్ కొత్త తులసి మాట్లాడుతూ.. తమ వార్డులోని సచివాలయానికి వెళితే సచివాలయ సిబ్బంది కనీస గౌరవం కూడా ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నామని విమర్శించారు. కౌన్సిలర్ గర్నె నాగేశ్వరరావు మాట్లాడుతూ... తమ వార్డులో అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాలకు కూడా ఆహ్వానించటం లేదని తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ... అన్ని వార్డులలో అభివృద్ధి పనులకు తన వంతు కృషి చేస్తానని వెల్లడించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఆదాం షఫీ, ఏఈ రోహిణి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఉన్నం భారతి, షేక్ జైలాబ్దిన్, కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ జబీర్, శెట్టుపల్లి పూర్ణ, పిల్లి ప్రభావతి పాల్గొన్నారు.

ఘనంగా గణనాథుల నిమజ్జన వేడుకలు



నిమజ్జన వేడుకల్లో పాల్గొన్న న్యాయవాదులు

గురజాల: వినాయకచవితి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని గణనాథుల నిమజ్జన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మూడు రోజులుగా పూజలందుకున్న గణనాథులను శనివారం నిమజ్జనానికి తరలించారు. కందిమళ్ల వారి వీధిలోని గణనాథుని లడ్డూ వేలంపాట రూ.70 వేలకు పైగా భక్తులు సుబ్బారావు దక్కించుకున్నారు. చేపల కాలనీ, కోర్టులో ఏర్పాటు చేసిన విగ్రహాలు నిమజ్జనానికి బయలుదేరాయి. కోర్టులో ఏర్పాటు చేసిన గణనాథుడి విగ్రహం వద్ద 10వ అదనపు జిల్లా జడ్జి జి.ప్రియదర్శిని, సీనియర్ సివిల్ జడ్జి వై.శ్రీనివాసరావు విగ్రహం వద్ద కొబ్బరికాయ కొట్టి నిమజ్జనాన్ని ప్రారంభించారు. ఈ వేడుకల్లో బార్ అధ్యక్షుడు కోటా శ్రీనివాసరావు, కర్రా చినకోటేశ్వరరావు, నరసింహారెడ్డి, కిరణ్, కర్రా గిరిబాబు కోర్టు గుమాస్తాలు న్నారు.

వైభవంగా గణేష్ నిమజ్జనం

కారెంపూడి: మండలంలోని గణేష్ నిమజ్జనోత్సవాలు శనివారం రాత్రి వైభవంగా కొనసాగాయి. భీమజ్జన ఊరేగింపుల్లో ఏ నోట విన్నా గణేష్ మహారాజ్‌కి జై అంటూ నినాదాలు మిన్నంటాయి. బాణసంచా వెలుగుల మధ్య నృత్య విన్యాసాల నడుమ వైభవంగా గ్రామోత్సవాలు నిర్వహించి సాగర్ కాల్వలో అర్ధరాత్రి వరకు నిమజ్జనం చేశారు. శ్రీకృష్ణ దేవరాయ కాపు సంఘం ఆధ్వర్యంలో అంకాలమ్మ గుడి సెంటర్‌లో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహానికి అలాగే ఆర్యవైశ్య యువజన సంఘం గాంధీ బొమ్మ సెంటర్‌లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి అలాగే ఇందిరానగర్ కాలనీ సెంటర్‌లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలకు కారెంపూడిలో వైభవంగా ఊరేగింపు నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాలలో శనివారం ఎక్కువగా నిమజ్జనోత్సవాలు జరిగాయి. అన్ని చోట్లా కూడా గణేష్ లడ్డులకు వేలం పాటలు నిర్వహించగా లడ్డు ధరలు వేలల్లో పలికాయి. ఇంకా నిమజ్జనం చేయని బొమ్మల వద్ద పూజా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. శ్రీఛత్రపతి శివాజీ మహారాజ్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ బొమ్మ వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. ఇదిలా ఉంటే వినాయకుడు నిమజ్జనానికి బయలు దేరే ముందు మహిళలు భారీగా తరలివచ్చి హారతులిచ్చారు.



రూ.1.71 లక్షలు పలికిన లడ్డుతో భక్తులు

రూ.1.71 లక్షలు పలికిన లడ్డూ

కారెంపూడి గాంధీ బొమ్మ సెంటర్‌లో ఆర్యవైశ్య సంఘం ఏర్పాటు చేసిన వినాయకుని బొమ్మ వద్ద ఏర్పాటు చేసిన పూజా లడ్డూ రూ.1,71,000 పలికింది. నిమజ్జనానికి బయలుదేరే ముందు లడ్డుకు వేలం నిర్వహించగా కొమ్మూరి శ్రీనివాసరావు, కాశీ కుటుంబ సభ్యులు ఈ మొత్తాన్ని కమిటీకి అప్పగించి లడ్డూను దక్కించుకుని లడ్డు ప్రసాదాన్ని ఊరేగింపులో భక్తులకు పంచి పెట్టారు. అలాగే దాదాపు అన్ని లడ్డులకు కూడా వేలల్లో చెల్లించి భక్తులు లడ్డు ప్రసాదాలను దక్కించుకున్నారు.

తుమ్మకోటలో పత్తి పంట పరిశీలన



తుమ్మకోటలో రైతులకు సూచనలు ఇస్తున్న ఏఓ

తుమ్మకోట(రెంటచింతల): గ్రామంలో ముదురు పత్తి పంట పొలాలను మండల వ్యవసాయ అధికారి కట్టా లక్ష్మారెడ్డి పరిశీలించారు. రైతులకు వర్షం కురిసిన సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పొలం లో పల్లపు ప్రాంతంలో వర్షం నీరు నిలిచిన వెంటనే వెళ్లపెట్టాలన్నారు. ఎకరాకు 15 కేజీల యూరియా, 10 కేజీల పొటాష్‌ను చల్లాలన్నారు. కాయకుళ్లు, కొమ్మకుళ్లు, ఆకు మచ్చ వంటి తెగుళ్ల నివారణకు లీటర్‌కు నీటిలో కాపర్ ఆక్సిడ్ క్లోరైడ్ మందును 2 గ్రాముల చొప్పున కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. గూడ, పూతరాల కుండా 60 రోజులు నుంచి 90 రోజులు పత్తి పంటకు ఒకసారి 1.5 గా. బొరాక్స్ పొడిని ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేసుకుని నివారించుకోవచ్చన్నారు. వ్యవసాయ రుణం పొందని రైతులు దగ్గరలోని కామన్ సర్వీస్ సెంటర్ లో, మీ-సేవా, రైతు సేవాకేంద్రంలో సిబ్బందిని సంప్రదించి పంటల బీమా చేయించుకోవాలని కోరారు. ఎకరా వరికి రూ.80 ప్రీమియం చెల్లించాలన్నారు. ఆగస్టు 31 వరకు వరికి మాత్రమే పంటల బీమా చేయించుకోవడానికి గడువుందని చెప్పారు. విత్తనాలు కొనుగోలు చేసిన బిల్లులను పంటల కాలం ముగిసే వరకు రైతులు తమ వద్ద కచ్చితంగా భద్రపరుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు రాంబాబు పాల్గొన్నారు.

వాడవాడలా గణనాథుడికి ప్రత్యేక పూజలు



దాచేపల్లి: గ్రామంలోని రెడ్ల బజారులోని వైఎస్సార్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడికి పూజలు



మాచర్ల పట్టణంలోని 13వ వార్డు, పత్తి ఫ్యాక్టరీ వీధిలో శ్రీలక్ష్మీ గణపతి, అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు



ఆర్యవైశ్య మహిళల ఆధ్వర్యంలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

మాచర్ల: పట్టణంలో వినాయక చవితి మూడో రోజు శనివారం పలు వార్డుల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు వార్డుల్లో అన్నదానం చేశారు. పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో 'ధన'వినాయకుడు ఆకట్టుకున్నాడు. పిన్నెల్లి లక్ష్మారెడ్డి వీధిలో ఏర్పాటు చేసిన గణనాథుని విగ్రహం వద్ద శివతేజ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం ఎదురు రోడ్డులో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం వద్ద కౌన్సిలర్ మద్దుల వెంకట్రావు ఆధ్వర్యంలో సుమారు రెండు వేల మందికి అన్నదానం చేశారు. పల్నాడు రోడ్డులోని ఆర్యవైశ్య మహిళల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. పీడబ్ల్యూడీ కాలనీలో జరిగిన వేడుకల్లో మాజీ కౌన్సిలర్ లెనిన్ ఆధ్వర్యంలో యెనుముల కేశవరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.



ప్రత్యేక అలంకరణలో గణనాథుడు



రింగ్‌రోడ్డులో గణనాథుడికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు



పిన్నెల్లి లక్ష్మారెడ్డి బజారులో ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద పిన్నెల్లి కుటుంబ సభ్యుల పూజలు

వైఎస్సార్ సీపీ మండలస్థాయి కమిటీల ఎంపిక



నరసరావుపేట: వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు గురజాల నియోజకవర్గంలోని దాచేపల్లి మండల కమిటీని నియమిస్తూ కేంద్ర పార్టీ కార్యాలయం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు అధ్యక్షుడిగా కోట కృష్ణ, ఉపాధ్యక్షులుగా జంగా నారాయణ, ఆకురి వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా బొడ్డు నరసింహారావు, తండా సత్తార్, భూక్యా దూదియా నాయక్, కార్యదర్శులుగా అరికట్ల మల్లారెడ్డి, కందుల జానేష్, షాపా శేషయ్య, కొత్ర కృపారావు, పాలడుగు జానేష్, మోమిన్ నాగూల్‌మీరా, కర్పూరపు వెంకటకోటయ్య నియమించారు. అలాగే ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా మేదటి నరసింహారావు, అనుముల ఆంజనేయరెడ్డి, బాలరాజు నరసరాజు, కుసం నాగిరెడ్డి, షేక్ వలి(బుడ్డావలి), బాణావత్ నరసింహనాయక్, ఉప్పుతోళ్ల ఎల్లయ్య, మేడా తిరుపతిరెడ్డి, భూక్యా రెడ్యానాయక్, రచంకొండ కోటయ్య, నంద్యాల వీరారెడ్డి, మీసాల ఆనందరావు, నెల్లూరి రామారావు, బైరపోగు కోటేశ్వరరావు నియమితులయ్యారు.

దాచేపల్లి నగర పంచాయతీ కమిటీ..

అధ్యక్షుడిగా షేక్ మహబూబ్ సుభాని, ఉపాధ్యక్షులుగా కోలా జంపల చంద్రశేఖరరెడ్డి, కొమ్మెరబత్తిన విజయకుమార్, ప్రధాన కార్యదర్శులుగా మునగా ఏడుకొండలు, షేక్ ఖాదర్‌బాషా, చాట్ల క్రాంతికుమార్, కార్యదర్శులుగా మండపాటి వీరారెడ్డి, దాచేపల్లి సైదారావు, పల్లపు హనుమంతు, మాడ్గెమ్ రామారావు, కనుమర్లపూడి గోపి నియమితులయ్యారు. అలాగే ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా వేముల శ్రీహరి, చల్లా లింగయ్య, బొల్లాపల్లి మరియదాసు, పలివిడి నరసయ్య, గద్దల కిరణ్, వేముల గోపి, వజ్రగిరి కృష్ణ, బుర్రి అనిల్, మునగా వెంకటేశ్వర్లు, షేక్ నాగూర్‌వలి, దారెడ్డి నరసింహారెడ్డి, షేక్ నాగూల్‌మీరా, బలుగూరి సీతారామయ్య, సంకురాత్రి వెంకటేశ్వర్లు, మసీద్ చిన్నరఫీ, కొత్త సైదారెడ్డి, షేక్ సైదాజాన్ నియమితులయ్యారు.

వైఎస్సార్ సీపీ గురజాల మండల కమిటీ..

వైఎస్సార్ సీపీ గురజాల మండల కమిటీ ఉపాధ్యక్షులుగా ముత్తన బ్రహ్మానందరెడ్డి, సింగం నాగరాజు, ప్రధాన కార్యదర్శులుగా పాటు వేణుగోపాల్, దోమతోటి లింగయ్య, గుండెబోయిన లింగయ్య, పేరుపోగు ముఖ్కంతం, కార్యదర్శులుగా కొట్ల వినోద్ కుమార్‌రెడ్డి, గుండెబోయిన సోమయ్య, టాగుళ్ల లక్ష్మయ్య, నల్లబోతు శ్రీనివాసరావు, బొందలపాటి బ్రహ్మేశ్వరరావు నియమితులయ్యారు. అలాగే ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా రామిశెట్టి సదాశివరావు, సాధినేని వెంకటనారాయణ, చవకల పర్వతాలు, డీకొండ నరేష్, శ్యామల రమణారెడ్డి, నీలం పెద్దనా సరయ్య, బొబ్బా శ్రీనివాసరెడ్డి, బొల్లినేని మల్లయ్య, ఓర్సు చెన్నయ్య, దావులూరి శ్రీనివాసరావు, మాటూరి విశాకు, కన్నెబోయిన మల్లికార్జునరావు, బొజ్జా వెంకయ్య, పేరుపోగు బాబు, సిరిసన్నిగండ్ల శివలింగయ్య నియమితులయ్యారు.

గురజాల నగర పంచాయతీ కమిటీ..

ఉపాధ్యక్షులుగా కనకం ఆదినారాయణదత్తు, ఇరుగుళ్ల ప్రతాపరెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా సోమేపల్లి సాంబయ్య, షేక్ రఫీ, గంధం రాంబాబు, గుండా సురేష్, కార్యదర్శులుగా కొండా రామారావు, కర్రా గిరిబాబు, ఆవుల గురువులు, బండి సుబ్రహ్మణ్యం, నారాయణపురం రవికుమార్, పల్లెర్ల కోటిరెడ్డి నియమితులయ్యారు. ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా షేక్ మస్తాన్‌వలి, యగ్నం మాధవరెడ్డి, యనమదల శివ, షేక్ లాలయ్య, సంకటి చిన నరిసిరెడ్డి, విడియాల సురేష్, ముప్పా నాగరాజు, వాడపల్లి రవి, బాణావత్ హుస్సేన్‌నాయక్, బండి శ్రీను, మంచి వంశీకృష్ణ, ఆదిమల్ల జ్ఞానయ్య, తమ్మిశెట్టి నరసింహారావు, షేక్ నాగూర్‌బాషా వలి నియమితులయ్యారు.

మాచవరం మండల కమిటీ..

ఉపాధ్యక్షులుగా చింతా పుల్లారెడ్డి, గుమ్మా హుసేనయ్య, ప్రధాన కార్యదర్శులుగా ముండ్లపాటి రాము, చల్లగుండ్ల రాంబాబు, తిక్కా నాగేశ్వరరావు, షేక్ అబ్దుల్‌బాషా, కార్యదర్శులుగా ఆనంగి వెంకటేశ్వర్లు, పిక్కిలి కొండలు, గుంటూరు జానిబాష, గంధం నాగేశ్వరరావు, మారం బ్రహ్మారెడ్డి నియమితులయ్యారు. ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా మండా అన్నోజీరావు, కట్టిబోయిన జంగమయ్య, ఎస్కెల్, అంబటి గోపి, తండు కాసులు, ముఢావత్ బాబూరావునాయక్, మురికిపూడి నరసయ్య, షేక్ రఫీ, సింగదల శ్రీనివాసరావు, గొల్లపల్లి వెంకటేష్, వీర్ల వీరయ్య, మండల సీతారామయ్య, బిట్ర దేవిడ్, ఏసుపోగు డేవిడ్ నియమితులయ్యారు.

పిడుగురాళ్ల మండల కమిటీ ఇదే..

ఉపాధ్యక్షులుగా గండికోట కోటేశ్వరరావు, సుంకర విజయరామారావు, ప్రధాన కార్యదర్శులుగా పండిటి సుధాకరరెడ్డి, పల్లా శ్రీనివాసరావు, జరపాల వాలూనాయక్, బైరపోగు ఏలయ్య, సిగ యలమంద, కార్యదర్శులుగా వెన్నా వీరారెడ్డి, ముద్దా తిరుపతయ్య, గాదే తిరుపతిరెడ్డి, గన్నెబోయిన వెంకటరామిరెడ్డి, కావూరి రామాంజనేయులు, నెలటూరు రత్నాకరరావు, గున్నమరెడ్డి పెద్దరమణారెడ్డి, నల్లబోలు శ్రీనివాసరావు, నూకబత్తుని ముసలయ్య, గడ్డగొంటి శ్రీనివాసరావు, బండి రామచంద్రారెడ్డి, బీరవల్లి రామిరెడ్డి, పల్నెడి వెంకటేశ్వర్లు నియమితులయ్యారు.

పిడుగురాళ్ల నగర కమిటీ..

ఉపాధ్యక్షులుగా గుర్రం అప్పిరెడ్డి, షేక్ అబ్దుల్లా, కందులూరి శివయ్య, ప్రధాన కార్యదర్శులుగా చింతా శ్రీనివాసరావు, దేగల యోహాను, పాశం వెంకటేశ్వరరెడ్డి, పాచమళ్ల కొండలు, ఇర్ల గురుస్వామి, పులి వెంకటబాలకాశి, నేలటూరి బాలస్వామి, షేక్ కరిముల్లా, కార్యదర్శులుగా గాదే అనంతరెడ్డి, కొక్కెర పెదకొండలు, తురక నాగేశ్వరరావు, షేక్ సుభాని, ఆవుల తిరుపతిరావు, షేక్ సైదావలి, నంద్యాల బాబు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా కొట బుచ్చిబాబు, కత్తి ప్రసాద్ నియమితులయ్యారు.

వైఎస్సార్ సీపీపై అసత్య ప్రచారం తగదు..

కారెంపూడి: యూరియా అక్రమ రవాణాలో పట్టుబడిన వ్యాపారికి మద్దతుగా కారెంపూడి వైఎస్సార్‌సీపీ నాయకులు పంచాయతీలు చేసి నిందితులకు అండగా నిలుస్తున్నారని చేస్తున్న ప్రచారాన్ని వైఎస్సార్ సీపీ నాయకులు శనివారం రాత్రి ఒక ప్రకటనలో ఖండించారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కొమ్మిరెడ్డి ఎర్రగురవారెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొమ్ము చంద్రశేఖర్, పార్టీ పట్టణ అధ్యక్షుడు బొమ్మిన అల్లయ్య మాట్లాడుతూ ఇలాంటి అవాస్తవ ప్రచారాలు చేయడం తగదని చెప్పారు.

రైతుల సమస్యల పరిష్కారం కోసం వారి ఇబ్బందులు తొలగించడం కోసం వైఎస్సార్ సీపీ ఎప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ఏనాడు కూడా ఎరువుల కొరత లేదని గుర్తు చేశారు.

పనులు చేయడంలో అధికారులు విఫలం

టీడీపీ ప్రజాప్రతినిధుల ధ్వజం



రెవెన్యూ అధికారులను ప్రశ్నిస్తున్న వైస్ ఎంపీపీ లక్ష్మయ్య

మాచవరం: అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు చేరువ చేయడంలో అధికారులు విఫలమయ్యారని టీడీపీ ప్రజాప్రతినిధులు ఆరోపించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం వైస్ ఎంపీపీ చల్లగుండ లక్ష్మయ్య అధ్యక్షతన శనివారం నిర్వహించారు. వైస్ ఎంపీపీ చల్లగుండ్ల లక్ష్మయ్య మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో అసలు పనులు జరగడం లేదని కనీసం ప్రజాప్రతినిధులకు అధికారులు సరైన గౌరవం ఇవ్వడం లేదని, రైతుల పనులు నిమిత్తం వస్తే అగౌరవ పరిచి పంపిస్తున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ విష్ణు చిరంజీవి మాట్లాడుతూ సర్వసభ్య సమావేశానికి అధికారులు గైర్హాజరు కావడం సరికాదన్నారు. త్రైమాసిక నివేదికలు లేకుండా ఏ విధంగా హాజరవుతారని ప్రశ్నించారు. గ్రామాల్లో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు పంచాయతీ రాజ్ ద్వారా గ్రామ కార్యదర్శులు ఆధ్వర్యంలో జరగాల్సిన ఉన్న ఆయా మండల ప్రభుత్వ శాఖల అధికారుల, ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లు సహకారం లేదన్నారు. ప్రభుత్వ పరంగా పథకాల అమలుకు మండల స్థాయి అధికారులు సరైన సమయంలో స్పందించడం లేదని చివరి గడుగు వచ్చే సమయానికి నామమాత్రంగా నివేదికలు అందిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం పంచాయతీరాజ్ ఏఈ నాగేశ్వరరావు పదవీ విరమణ సందర్భంగా ఆయనకు సన్మానించారు. కార్యక్రమంలో డీఎల్‌పీఓ గబ్రూనాయక్, జెడ్పీటీసీ సభ్యుడు శివాయాదవ్, కో-ఆప్షన్ మెంబర్ మహమూద్ జానీ, డెప్యూటీ తహసీల్దారు స్రవంతి పాల్గొన్నారు.

కారును ఢీకొన్న టాటా మ్యాజిక్



పిడుగురాళ్ల: కారును టాటా మ్యాజిక్ ఢీకొన్న ఘటన పిడుగురాళ్ల పట్టణంలోని కళ్లం టౌన్ షిప్ వద్ద చోటు చేసుకుంది. వివరాల ప్రకారం... మండలంలోని అయ్యప్పనగర్‌కు చెందిన కొంత మంది వ్యక్తులు కారును తీసుకొని కళ్లం టౌన్ షిప్ దగ్గర కారును స్లో చేయగా వెనుక వస్తున్న టాటా మ్యాజిక్ వాహనం ఢీకొనటంతో కారు వెనుక భాగం నుజ్జునుజ్జు అయింది. కారు సెంటర్ డివైడర్‌ను ఢీకొంది. అయితే ఈ ప్రమాదంలో ఎవరికి ఎటువంటి దెబ్బలు తగలకపోవటంతో అందరు ఊపిరి పీల్చుకున్నారు. పట్టణ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు.

పోలీసుల వైఖరితోనే కూటమి ఓటమి ఖాయం

రాష్ట్ర వైద్యుల విభాగం అధికార ప్రతినిధి అశోక్‌కుమార్

పిడుగురాళ్ల: రాష్ట్రంలో పోలీసుల తీరుతోనే 2029లో కూటమి ప్రభుత్వం ఓటమి ఖాయమని వైఎస్సార్ సీపీ రాష్ట్ర వైద్యుల విభాగం అధికార ప్రతినిధి డాక్టర్ చింతలపూడి అశోక్‌కుమార్ పేర్కొన్నారు. పట్టణంలోని తన కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వినాయక చవితిని పురస్కరించుకొని సంతోషంగా జరుపుకునే భక్తులు, డీజే పర్మిషన్ కావాలంటే స్థానిక ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అనుమతులు కావాలని, పోలీసులే చెబుతున్నారని ఆరోపించారు. కానీ ఎమ్మెల్యే స్థాయిలో ఉన్న యరపతినేని ఇటువంటి చిల్లర పనులు చేయరని, అయినా ఆయన పేరువాడుకుంటూ ఎమ్మెల్యే, పార్టీ పరువు పోలీసులే తీస్తున్నారన్నారు. తాము అనుమతులు తీసుకొని డీజే పెట్టుకుంటే పోలీసులు అడ్డుకోవటం ఎంత వరకు సమంజసమని పేర్కొన్నారు. పర్మిషన్ లేకుండా కూటమి నాయకులు డీజే పెట్టుకుంటూ వారి నాయకుల ఫొటోలతో డ్యాన్స్‌లు వేసుకుంటూ వెళ్తున్న పోలీసులకు కనిపించటం లేదా అని సూటిగా ప్రశ్నించారు. ప్రభుత్వం అంటే అందరికి ఒకేలా ఉండాలి, ఇలా పండగల సమయంలో కూడా పార్టీల వైరం తీసి అధికార పార్టీకి ఒక న్యాయం, ప్రతిపక్షానికి మరో న్యాయంలా ఉండకూడదని ఈ సందర్భంగా ఆయన హితవుపలికారు. చివరికి కూటమి ప్రభుత్వం ఓటమికి ప్రధాన పాత్ర పోలీసులే వ్యవహరిస్తున్నారని హెచ్చరించారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

కారెంపూడి: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని తల్లిదండ్రులు ఎవరూ కూడా తమ పిల్లలను చదివించకుండా బాల్యంలో పెళ్లి చేయాలనే ఆలోచన ఎవరూ చేయవద్దని గురజాల కోర్టు సీనియర్ సివిల్ జడ్జి వై.శ్రీనివాసరావు కోరారు. స్థానిక ఎస్టీ గురుకుల బాలుర, బాలికల గురుకుల పాఠశాలలో శనివారం బాల్య వివాహాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. గురజాల మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ గంటా ప్రియదర్శిని ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ యుక్త వయస్సు రాకుండా పిల్లలకు పెళ్లిళ్లు చేయడం వలన వారు అనారోగ్య సమస్యలకు రక్త హీనతకు గురవుతారని పుట్టే పిల్లలు కూడా శారీరక మానసిక వైకల్యంతో పుట్టేందుకు అవకాశం ఉందని వివరించారు. వారిని చదివించి మంచి భవిష్యత్‌ను అందించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని చెప్పారు. పోక్సో చట్టం నిర్బంధ విద్యా హక్కు చట్టం, ప్రాంసరీ నోట్ల వివాదాల గురించి వాటి నిబంధనలను జడ్జి వివరించారు. ఎస్సీ, ఎస్టీ యాక్ట్ గురించి సంస్థ జనరల్ సెక్రటరీ చలమరాజు వివరించారు. లాయర్ జానీబాషా బాల్య వివాహాలు జరిగేటప్పుడు సమాచారం అందించి పిల్లల భవిషత్‌ను కాపాడాలని కోరారు. అడ్వకేట్ సాల్మన్‌రాజు పాల్గొన్నారు.